నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 3 జూన్ 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# భవితకు జన్మనిచ్చే 'ఆమె'కు అండగా

## మహిళల రక్షణ చట్టాలు

**చట్టం**

- బాల్య వివాహాల నిషేధ చట్టం – 2006
- అక్రమ రవాణా నిరోధక చట్టం – 1956
- వరకట్న నిషేధ చట్టం –1961
- గృహ హింస నిరోధక చట్టం –2005
- సెక్షన్ 498 (ఎ)
- క్రిమినల్ న్యాయ సవరణ చట్టం (నిర్భయ చట్టం) –2013
- లోక్ అదాలత్
- రాజ్యాంగ నిబంధన 39 (ఎ)
- న్యాయసేవల అధికారాల చట్టం

**ప్రధానాంశం**

- మహిళల వివాహ వయస్సు 18, పురుషులకు 21గా నిర్ణయించింది
- బాలికలు, మహిళల అక్రమ రవాణాను నిరోధిస్తుంది
- కట్నం తీసుకోవడం, ఇవ్వడం, అడగడం, ఇప్పించడాన్ని నేరంగా పరిగణిస్తుంది
- గృహాల్లో నాలుగు గోడల మధ్య జరిగే హింసను నివారిస్తుంది
- వరకట్న వేధింపుల నుంచి రక్షణ కల్పించే నిబంధన
- మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వారికి కనీసం 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు
- ప్రజా న్యాయస్థానం
- బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలు అందిస్తుంది
- పేదలకు, బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందిస్తుంది

- ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు, మహిళలు ఇంటా బయటా హింస వేధింపులను ఎదుర్కొంటున్నారు. మాటలతో వేధించడం, బాధించడం తక్కువ చేసి మాట్లాడటం, ఏమీ చేయలేరని ఎగతాళి చేయడం, శారీరకంగా మానసికంగా హింసించడం వంటివి వీరు ఎదుర్కొంటున్నారు.
- వీటిని అరికట్టడానికి ఆయా ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు చేశాయి. అయినప్పటికీ వాటిపై చాలామందికి అవగాహన లేదు.
- తమ రక్షణకు సంబంధించి చట్టాలపై బాలికలు, మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే తమను తాము అన్ని హింసల నుంచి వేధింపుల నుంచి రక్షించుకోవడానికి వీలవుతుంది.
- పిల్లలు, మహిళల సంక్షేమం కోసం చేసిన చట్టాలు



టెట్ ప్రత్యేకం
సోషల్ కంటెంట్

1. బాల్య వివాహాల నిషేధ చట్టం – 2006
2. అక్రమ రవాణా నిషేధ (1956) చట్టం సవరణ 2006
3. వరకట్న నిషేధ చట్టం – 1961
4. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం (POCSO Act) 2012
5. బాల నేరస్థుల న్యాయ చట్టం 2015 (జువైనల్ జస్టిస్ యాక్ట్ – JJA– 2015)
6. బాల కార్మికుల (నిషేధం, క్రమబద్ధీకరణ) సవరణ చట్టం 2016

- ఐక్యరాజ సమితి 1989 రూపొందించిన బాలల హకుల అంతర్జాతీయ ఒడంబడికపై 191 దేశాలు సంతకాలు చేసాయి. వీటిలో మన దేశం కూడా ఒకటి.

**హక్కుల్లో కొన్ని ప్రధానమైనవి–**

1. లింగబేధం లేకుండా 18 ఏళ్లలోపు వ్యక్తులందరూ బలలే
2. ప్రభుత్వపరంగా బాలలహక్కులకు భద్రత కలిగించడం
3. జీవించే హక్కు
4. సాధ్యమైనంత వరకు బాలలు తల్లిదండ్రులతో కలిసి ఉండటం
5. విషయ పరిజ్ఞానం పెంచుకోవడం, సమాచార సాధనాలైన రేడియో, వార్తా పత్రికలు, పుస్తకాలు, టీవీ ద్వారా ప్రపంచంలోని విషయాలపై అవగాహన పెంచుకొనే హక్కు
6. బాధాకరమైన, దౌర్జన్యకరమైన, హానికరమైన సంఘటనలు జరగకుండా రక్షణ పొందే హక్కు.
7. బాలలకు ఏదైనా శారీరక దౌర్భల్యం వుంటే వారు సంపూర్ణమైన జీవితం గడపడానికి, అభివృద్ధిలోకి రావడానికి ప్రత్యేక విద్య ప్రత్యేకమైన సంరక్షణ పొందే హక్కు
8. బాలలు సంపూర్ణ ఆరోగ్యం, వైద్యసౌకర్యం పొందే హక్కు
9. బాలల మాతృభాషను ఉపయోగించే హక్కు, వారి సహజ సంప్రదాయాన్ని, మతాన్ని పాటించే హక్కు
10. కొంత సమయం ఆటలాడుకునే హక్కు
11. బాలల విద్యకు, ఆరోగ్యానికి హాని కలిగించే పనిచేయకుండా ఉండటం
12. హానికరమైన మందులను ఉపయోగించడం, తయారుచేయడం, కొనడం చేయకుండా రక్షణ పొందడం
13. బాలలును బాధించినా, నిర్లక్ష్యం చేసినా లేక సరిగా చూడకున్నా సహాయం పొందే హక్కు

**బాల్య వివాహాల నిషేధ చట్టం – 2006**

- వివాహ సమయంలో వరుడు కనీస వయస్సు 21, వధువు వయస్సు 18 సంవత్సరాలు ఉండాలి. వీరివురి వయస్సులో ఏ ఒక్కరి వయస్సైనా పేర్కొన్నదాని కంటే తక్కువగా ఉంటే దాన్ని బాల్య వివాహంగా పరిగణిస్తారు.
- ఒకవేళ 21 ఏళ్లు నిండిన వ్యక్తి బాల్య వివాహం చేసుకుంటే తనకు 2 ఏళ్ల జైలుశిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తారు
- బాల్యవివాహం రద్దయిన తర్వాత ఈ బాలికకు తిరిగి వివాహం అయ్యేవరకు పురుషుడు మనోవర్తి చెల్లించాలి. ఒకవేళ ఈ వ్యక్తి మైనర్ అయితే అతని తల్లిదండ్రులు చెల్లించాలి.
- ఈ చట్టం ప్రకారం ఇలాంటి వివాహాన్ని ప్రోత్సహించినవారు కూడా నేరస్థులే అవుతారు
- ఈ బాల్యవివాహం సమయంలో ఇచ్చిన కానుకలను వివాహం రద్దయిన తర్వాత తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది.

**బాల్య వివాహాల దుష్ఫలితాలు**

- చిన్న వయస్సులో గర్భవతులు కావడం
- ఆడపిల్లల అక్రమ రవాణాలకు, అమ్మకానికి అవకాశం ఏర్పడటం
- ఎదుగుదల లేని పిల్లలను బలవంతంగా కుటుంబ వ్యవస్థలోకి నెట్టడం
- అధిక సంఖ్యలో గర్భవిచ్ఛిత్తి, నెలల నిండక ముందే ప్రసవం జరగడం, ఫలితంగా మాతృ మరణాల, శిశుమరణాల సంఖ్య పెరగడం
- వైకల్యంతో కూడిన శిశు జననాలు లేదా మృత శిశువులు జన్మించడం
- మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తడం
- చదువుకు ఆటంకం
- కుటుంబ పోషణకు బాలకార్మికులుగా మారటం

**బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం –2012 (POCSO Act)**

- ఈ చట్టం పిల్లలను లైంగిక దాడులు, వేధింపులు, అశ్లీల చిత్రాలు వంటి వాటినుంచి రక్షిస్తుంది. ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసి వేగవంతంగా శిక్షలు అమలు చేస్తుంది.
- ఈ చట్టం బాలల సంపూర్ణ శారీరక మానసిక ఉద్వేగ సామాజిక వికాసం కోసం అమలు చేయబడుతుంది.

**ఈ చట్టం నిరోధించే అంశాలు**

1. బాలలను ఎలాంటి అసాంఘిక లైంగిక కృత్యంలో పాల్గొనడం
2. బాలలతో వేశ్యా వృత్తి (లేక) ఇతర లైంగిక దోపిడీలు, అశ్లీల చిత్రాల ప్రదర్శన సామగ్రిలో ఉపయోగించడం

**అక్రమ రవాణా నిరోధక చట్టం (1956), సవరణ 2006**

- బాలికలను, యువతులను ఉద్యోగం (లేక) పని ఇప్పిస్తామని, సినిమాలో చేరుస్తామని వేరే పట్టణ ప్రాంతాలకు తీసుకెళ్లి వేరేవారికి అమ్మేస్తారు.
- బలవంతంగా వ్యభిచారం చేయించడం, చెప్పినట్టు చేయకుంటే కొట్టి హింసించి బలవంతంగా చేయిస్తారు.
- ఈ విధంగా బాలలను, మహిళలను ఆశచూపించి ఒక స్థలం నుంచి వేశ్యాగృహానికి తీసుకెళ్లడం, ఆమె ఇష్టపడి వచ్చిన తీసుకెళ్లడం నేరం అవుతుంది.
- అలాగే వ్యభిచార వృత్తిలోకి బలవంతంగా దించడానికి నిర్బంధించడం, ప్రోత్సహించడం నేరమవుతుంది.

## అక్రమ రవాణా రూపాలు

**లైంగిక దాడి**

1. బలవంతపు వ్యభిచారం
2. సాంఘిక, మతపరమైన వ్యభిచారం
3. పర్యాటకరంగంలో లైంగిక దోపిడీ
4. అసభ్యత, అశ్లీల రచనలు – చిత్రాలు చూపించడం

**చట్టవ్యతిరేక కార్యకలాపాలు**

1. అక్రమ రవాణాకు గురైనవారిచే భిక్షాటన చేయించి డబ్బు సంపాదించడం, దానికోసం వారిని హింసించడం, బాధించడంచ, కొన్ని సమయాల్లో అవయవాలు తొలగించి, వికలాంగులగా మార్చి భిక్షాటన చేయించడం
2. మానవ అవయవాలను తీసి విక్రయించి వ్యాపారం చేస్తూ డబ్బు సంపాదించడం
3. అక్రమ రవాణా అయిన వారితో మత్తుమందులు అమ్మించి లాభాలు గడించడం

**కార్మికులు**

1. వెట్టిచాకిరీ– కూలి ఇవ్వకుండా పనిచేయించుకొని ఇబ్బందులకు గురిచేయడం. సరైన పోషకాహారం, బట్టలు ఇవ్వకపోవడం, వారిని కనీసం మనుషులుగా చూడకపోవడం
2. ఇళ్లలో పని – బట్టలు ఉతకడం, ఇళ్లు తుడవడం, పాత్రలు శుభ్రం చేయడం వంటి పనులు చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం. ఇతరుల ఇళ్లల్లో కూడా పనిచేయించడం.
3. వ్యవసాయ కూలీ – వ్యవసాయ పనులకు తీసుకెళ్లి ఎక్కువ పనిచేయించి శారీరకశ్రమకు గురిచేసి వారి శ్రమను దోచుకోవడం
4. నిర్మాణ కూలీ – భవన నిర్మాణాలు, రోడ్డు నిర్మాణాలు మొదలైనవాటిలో పనిచేయించుకొని అతితక్కువ, నామమాత్ర డబ్బులు ఇవ్వడం లేదా తక్కువ నాణ్యత గల భోజనం ఇచ్చి పనిచేయించుకోవడం.

**పైశాచిక ఆనందం**

1. ఒంటెలపై పిల్లల్ని కట్టేసి, పరిగెత్తించి వినోద ప్రదర్శన
2. వారి సమ్మతిలేని పెళ్లిళ్లు, దత్తత

- బలవంతంగా వ్యభిచారం చేయించడం నేరం. ఈ విధంగా వ్యభిచారం చేసేవారిని సెక్స్‌వర్కర్ అంటారు
- వీరికి రక్షణగా అనేక చట్టాలు చేశారు. విచారణ నిమిత్తం వీరిని కొట్టడానికి, దౌర్జన్యం చేయడానికి పోలీసులకు అధికారం లేదు.




- సెక్స్ వర్కర్స్‌తో పాటు వ్యభిచారం చేయించే వారికి కూడా 2, 3 సంవత్సరాలు వరకు జైలు శిక్ష 10,000 రూపాయల వరకు జరిమానా విధిస్తారు. ఇంటినిగాని, గదిని గానీ వేశ్యాగృహంగా నడపటానికి, వాడుకోవడానికి అద్దెకు ఇవ్వడం కూడా నేరమే
- ఎవరైనా భార్య లేదా భర్త కాకుండా మరో వ్యక్తితో లైంగిక సంబంధాలు కొనసాగిస్తే నేరంగా పరిగణించి శిక్ష విధిస్తారు
- అక్రమ రవాణా నుంచి కాపాడిన తర్వాత వైద్యపరీక్షలు నిర్వహించి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తారు
- ఒక మహిళా పోలీసు లేదా ప్రభుత్వేతర సేవా సంస్థతో విచారణ జరిపించి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి
- అక్రమ రవాణా ఒక పెద్ద నేరం. ఈ నేరానికి ఏడేళ్లు కఠిన కారాగార శిక్ష నుంచి జీవిత ఖైదుతో శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు
- పోలీసులు వారెంటు లేకుండా కూడా ఈ నేరం పరిశోధించవచ్చు

**వరకట్న నిషేధ చట్టం, 1961**

- కట్నం ఇవ్వడం, తీసుకోవడం ఈ రెండింటికి తోడ్పడటం, కట్నం అడగటం అనేవి నేరాలు
- ఈ చట్టాన్ని ఉల్లంఘించినవారికి 5 సంవత్సరాలు తగ్గకుండా జైలుశిక్ష, రూ.15 వేల వరకు జరిమానా లేదా కట్నం విలువ మొత్తంలో ఏది ఎక్కువైతే ఈ మొత్తం జరిమానాగా విధిస్తారు.
- వివాహం అయిన తరువాత అమ్మాయిని వేధించడం, తిట్టడం, కొట్టడం, ఒక్కోసారి చంపడం, ఆత్మహత్య చేసుకునేలా ఒత్తిడి చేయడం వంటివి ఇండియన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 498 (ఎ) ప్రకారం తీవ్రమైన నేరాలు

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఏవీఎన్ఎల్ లో...

**ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** కన్సల్టెంట్, డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్
- **విభాగాలు:** వెపన్ సిస్టమ్స్, ఆర్ అండ్ డీ, ఎలక్ట్రికల్, మెటలర్జీ తదితరాలు
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.avnl.co.in

### స్పేస్ సెంటర్‌లో..

**తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 64
- **పోస్టులు:** టెక్నీషియన్, డ్రాఫ్ట్స్‌మ్యాన్, ఫార్మసిస్ట్
- **విభాగాలు:** ఫిట్టర్, మెషినిస్ట్, వెల్డర్, మెకానిక్, ఫొటోగ్రఫీ, కార్పెంటర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** https://www.vssc.gov.in

### ఎయిమ్స్‌లో...

**మంగళ గిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 117
- **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్
- **విభాగాలు:** అనాటమీ, బయోకెమిస్ట్రీ, కార్డియాలజీ, డెర్మటాలజీ, జనరల్ సర్జరీ, న్యూరాలజీ, పాథాలజీ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 14
- **వెబ్‌సైట్:** https://www.aiimsmangalagiri.edu.in/vacancies/

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- పోటీ పరీక్షలు: పాలిటీ, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# గంగైకొండ చోళపురం దేవాలయం నిర్మించినది?

టెట్ ప్రత్యేకం
**సోషల్ స్టడీస్**



1. గరిష్ఠ స్థాయిలో బాష్పీభవనం ఎక్కడ జరుగుతుంది?
   1. మొక్కల ద్వారా 2. నదులు
   3. మహా సముద్రాలు
   4. మానవ శరీరాలు
2. గాలిలోని తేమ భూమి మీదకి చేరడాన్ని ఏమంటారు?
   1. బాష్పీభవనం 2. అవపాతం
   3. ద్రవీభవనం 4. బాష్పోత్సేకం
3. వాతావరణంలో ఏవి ఎక్కువగా ఉక్కపోతలతో అసౌకర్యంగా ఉంటుంది?
   1. ఆర్ద్రత, అవపాతం
   2. ఆర్ద్రత, ఉష్ణోగ్రత
   3. ఆర్ద్రత జతవాయువులు
   4. ఆర్ద్రత, మేఘాలు
4. వర్షాలు అధికంగా ఎక్కడ కురుస్తాయి?
   1. ధృవాలు 2. భూభాగాలపై
   3. ఎడారుల్లో 4. సముద్రాలపై
5. వర్షపాతాన్ని కొలిచే పరికరం పేరు?
   1. వర్షమాపకం 2. వర్షసూచిని
   3. రెయిన్‌క్లాక్ 4. రెయిన్ మీటర్
6. యూరేషియా అని ఏ రెండు ఖండాలను కలిపి పిలుస్తారు?
   1. యూరప్, ఆస్ట్రేలియా
   2. యూరప్, ఆసియా
   3. యూరప్, అమెరికా
   4. యూరప్, ఆఫ్రికా
7. కాకస్ పర్వతాలు ఏ రెండు సముద్రాల మధ్య ఉన్నాయి?
   1. కాస్పియన్– నల్ల సముద్రం
   2. కాస్పియన్– ఎర్ర సముద్రం
   3. నల్ల సముద్రం– మధ్యధరా సముద్రం
   4. నల్ల సముద్రం– ఉత్తర సముద్రం
8. కింది వాటిలో పెద్ద సరస్సులాంటి సముద్రం?
   1. నల్ల సముద్రం
   2. ఎర్ర సముద్రం
   3. మధ్యధరా సముద్రం
   4. కాస్పియన్ సముద్రం
9. స్కాండినేవియా ద్వీపకల్పంలోని భాగం?
   1. నార్వే 2. స్వీడన్
   3. ఇంగ్లండ్ 4. 1, 2
10. కింది వాటిలో అతి పెద్ద గల్ఫ్?
   1. బాల్టిక్ సముద్రం
   2. ఉత్తర సముద్రం
   3. మధ్యధరా సముద్రం
   4. గల్ఫ్ సముద్రం
11. 1750లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైన దేశం?
   1. ఫ్రాన్స్ 2. ఇంగ్లండ్
   3. స్పెయిన్ 4. పోర్చుగల్
12. పశ్చిమ పవనాలు ఏ రకమైన గాలులు?
   1. శీతల 2. అతిశీతల
   3. తేమ 4. పొడి
13. యూరప్‌లోని పశ్చిమతీర జలాలను చలి కాలంలో గడ్డకట్టనీయకుండా చేసేది?
   1. ఈక్వేటర్ స్ట్రీమ్
   2. ఉత్తర అంట్లాంటిక్ డ్రిఫ్ట్
   3. బెంగ్యులా ప్రవాహం
   4. లారెన్షియా డ్రిఫ్ట్
14. మధ్యధరా రకపు శీతోష్ణస్థితి ఐరోపాలో ఎక్కడ ఉంది?
   1. దక్షిణ ఐరోపా 2. ఉత్తర ఐరోపా
   3. తూర్పు ఐరోపా 4. పశ్చిమ ఐరోపా
15. అమెరికాను చేరుకున్న మొదటి యూరోపియన్?
   1. హెన్రీ 2. వాస్కోడి గామా
   3. డయాజ్ 4. కొలంబస్
16. కొలంబస్ అమెరికాలోని ఏ ప్రాంతం చేరుకొన్నాడు?
   1. కెనడా తీరం 2. మెక్సికోతీరం
   3. బ్రెజిల్ తీరం
   4. పశ్చిమ ఇండీస్ దీవులు
17. ప్రపంచంలో అతిపెద్ద బంగారం, వజ్రాల గని ఎక్కడ ఉంది?
   1. ఆసియా 2. ఆఫ్రికా
   3. ఐరోప 4. ఆస్ట్రేలియా
18. ఆఫ్రికా ఉత్తర భాగంలో ఉన్న గొప్ప ఎడారి?
   1. కలహారి 2. అటకామా
   3. సహారా 4. సోనారన్
19. కర్కట, మకర రేఖల మధ్య గల మండలం?
   1. శీతల మండలం
   2. సమశీతోష్ణమండలం
   3. అతి శీతల మండలం
   4. ఉష్ణమండలం
20. అయన రేఖా మండలం ఏ రెండు రేఖల మధ్య ఉంది?
   1. కర్కట రేఖ, ఆర్కిటిక్ వలయం
   2. కర్కట రేఖ, అంటార్కిటిక్ వలయం
   3. కర్కట రేఖ, మకర రేఖ
   4. భూమధ్య రేఖ, ఆర్కిటిక్ వలయం
21. ఆఫ్రికాలోని గడ్డి భూములకు గల పేరు?
   1. పంపాలు 2. సవన్నాలు
   3. స్టెప్పీలు
   4. ఏనుగు గడ్డిభూములు
22. భారతదేశానికి వాస్కోడిగామా చేరుకున్న సంవత్సరం?
   1. 1492 2. 1498
   3. 1502 4. 1507
23. ఆఫ్రికా ప్రజలను బానిసలుగా మార్చి ఏ ఖండానికి తీసుకెళ్లారు?
   1. ఐరోపా 2. అమెరికా
   3. ఆసియా 4. ఆస్ట్రేలియా
24. సూడాన్‌ను వలసగా మార్చుకున్న దేశం ?
   1. బెల్జియం 2. ఫ్రాన్స్
   3. బ్రిటన్ 4. ఇటలీ
25. ఆఫ్రికా దేశాల్లో వసలగా మారని దేశం?
   1. జైరీ 2. నమీబియా
   3. కామెరూన్ 4. ఇథియోపియా
26. పశ్చిమ యూరప్ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న సముద్ర ప్రవాహం?
   1. ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్
   2. బెంగ్యులా 3. కురోషివో
   4. ఈక్వేటర్ స్ట్రీం
27. నైరుతి ఐరోపా నుంచి అమెరికా తూర్పు తీరానికి వీచే పవనాలు?
   1. పశ్చిమ పవనాలు
   2. వ్యాపార పవనాలు
   3. రుతుపవనాలు
   4. స్థానిక పవనం
28. మహానది జన్మస్థలం?
   1. మహాబలేశ్వరం 2. సిహాయ
   3. అమర్ కంటక్
   4. బ్రహ్మగిరి కొండలు
29. తుంగభద్రా నది జన్మించే పర్వతాలు?
   1. మానస సరోవరం
   2. బ్రహ్మగిరి కొండలు
   3. అమర్ కంటక్
   4. వరాహ పర్వతాలు
30. తూర్పు, పడమరలుగా భారతదేశ వెడల్పు?
   1. 3214 కి.మీ 2. 29, 200 కి.మీ
   3. 2933 కి.మీ 4. 328 కి.మీ
31. దేశంలో పగలు 12 గంటలు అయితే ఇంగ్లండ్‌లో ఎంత సమయం అవుతుంది?
   1. ఉ. 5 1/2 గంటలు
   2. ఉ. 6 1/2 గంటలు
   3. సా. 5 1/2 గంటలు
   4. సా. 6 1/2 గంటలు
32. గంగా, సింధు మైదానంలో టెరాయి ప్రాంతం అంటే?
   1. ఎడారి ప్రాంతం
   2. సచ్ఛిద్ర మండలం
   3. చిత్తడి ప్రదేశం
   4. నవీన మండలి మైదానం
33. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం?
   1. అరోమకొండ 2. అనైముడి
   3. మహేంద్రగిరి 4. దొడబెట్ట
34. దేశంలో అత్యంత పొడవైన కాలువ?
   1. జవహర్‌లాల్ నెహ్రూ కాలువ
   2. లాల్ బహదూర్ శాస్త్రి కాలువ
   3. సరస్వతి కాలువ
   4. ఇందిరాగాంధీ కాలువ
35. లక్షదీవులు ఏ విధంగా ఏర్పడ్డాయి?
   1. అగ్ని పర్వత చర్యల ద్వారా
   2. ప్రవాళ భిత్తికల ద్వారా
   3. సంపీడన శక్తుల ద్వారా
   4. అవక్షేప చర్యల ద్వారా
36. ఎల్లోరాలోని 15వ నంబర్ గుహలోని నరసింహ చిత్రం ఏ రాజుల కాలం నాటిది?
   1. పల్లవులు 2. పశ్చిమ చాళుక్యులు
   3. గుప్తులు 4. రాష్ట్రకూటులు
37. గూర్జర ప్రతీహార హరిశ్చంద్రుడు ఏ వర్ణానికి చెందినవారు?
   1. బ్రాహ్మణ 2. క్షత్రియ
   3. వైశ్య 4. శూద్ర
38. ప్రతీహార నాగభట్టు ఓడించిన కనోజ్ పాలకుడు?
   1. హలాయుధుడు 2. చక్రాయుధుడు
   3. ఇంద్రాయుధుడు 4. భోజుడు
39. త్రైపాక్షిక పోరాట – ఏ ప్రాంతం కోసం జరిగింది?
   1. మగధ 2. కనోజ్
   3. ఇంద్రప్రస్థ 4. పానిపట్టు
40. సా.శ 997 –1030 మధ్యకాలంలో మధ్య ఆసియా నుంచి భారతదేశంపై దాడులు చేసిన ముస్లిం పాలకుడు?
   1. మహ్మద్ ఘోరీ
   2. మహమ్మద్ గజనీ
   3. మహ్మద్ బీన్ ఖాసీం
   4. మహ్మద బీన్ తుగ్లక్
41. సా.శ 1192లో పృథ్వీరాజ్ చౌహాన్‌ను ఓడించినది?
   1. మహ్మద్ గజనీ
   2. మహ్మద్ ఘోరీ
   3. మహ్మద్ బీన్ తుగ్లక్
   4. మహ్మద్ బీన్ ఖాసి
42. చోళుల కాలంలో ఏ విగ్రహాల తయారీకి ప్రసిద్ధి చెందింది?
   1. కాంస్యం 2. వెండి
   3. బంగారం 4. ఇనుము
43. గంగైకొండ చోళపురం దేవాలయం నిర్మించినది?
   1. రాజరాజు
   2. కులోత్తుంగ చోళుడు
   3. రాజేంద్రచోళ
   4. విజయాలయుడు
44. చోళులు బ్రాహ్మణులకు దానం చేసిన భూమికి గల పేరు?
   1. శాలభోగ 2. వెల్లన్ వాగై
   3. బ్రహ్మదేయ 4. దేవదాన
45. ప్రతీహార నాగభట్టు ఓడించి అనార్త అనే ప్రాంతం ఎక్కడ ఉంది?
   1. మహారాష్ట్ర 2. మధ్యప్రదేశ్
   3. గుజరాత్ 4. తెలంగాణ
46. కావేరి డెల్టా ప్రాంతాన్ని పరిపాలించిన పల్లవుల సామంతులు?
   1. చోళులు 2. ముత్తరాయర్‌లు
   3. రాష్ట్రకూటులు 4. పాండ్యులు
47. పెరియపురాణం ఏ కాలానికి చెందింది?
   1. సా.శ 9వ శతాబ్దం
   2. సా.శ 10 వ శతాబ్దం
   3. సా.శ 11వ శతాబ్దం
   4. సా.శ 12 శతాబ్దం
48. సా.శ 1000 నుంచి 1350 మధ్య కాలానికి చెందిన కథను గుర్తించండి?
   1. పల్నాటి వీరుల కథ
   2. కాటమరాజు కథ
   3. సమ్మక్క సారలక్క కథ
   4. పైవన్నీ
49. రుద్రమదేవి పాలనా కాలం గుర్తించండి?
   1. సా.శ 1116 –1157
   2. సా.శ 1158–1195
   3. సా.శ 1199–1262
   4. సా.శ 1262–1289
50. రుద్రమదేవి కాలంలో ఆంధ్రదేశాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు?
   1. నికోలో కాంటే 2. మార్కోపోలో
   3. పేయీజ్ 4. అబ్దుల్ రజాక్
51. కాకతీయుల పాలనను అంతం చేసిన ఢిల్లీ సుల్తాన్ ?
   1. మహ్మద్ బీన్ తుగ్లక్
   2. అల్లావుద్దీన్ ఖిల్జీ
   3. ఫిరోజ్ షా తుగ్లక్ 4. బాల్బన్
52. కాకతీయుల పాలన కాలంలో మోటుపల్లి రేవును సందర్శించిన విదేశీయుడు?
   1. ఫాహియాన్ 2. ఇత్సింగ్
   3. నికోలో కాంటే 4. మార్కోపోలో
53. సా.శ. 14వ శతాబ్దంలో పల్నాటి వీరుల చరిత్రను రచించినది?
   1. బాల చంద్రుడు 2. పోతన
   3. శ్రీనాథుడు 4. ఎర్రన
54. ఎవరి పతనం తర్వాత కాకతీయులు సర్వ స్వతంత్రులయ్యారు?
   1. విజయనగర రాజులు
   2. ఢిల్లీ సుల్తానులు
   3. పశ్చిమ చాళుక్యులు 4. చోళులు
55. ఇటలీ యాత్రికుడు మార్కోపోలో విశేషంగా కీర్తించిన భారతీయ ఉత్పత్తి?
   1. పట్టు వస్త్రాలు 2. నూలు వస్త్రాలు
   3. ఉన్ని వస్త్రాలు 4. రసాయన వస్త్రాలు
56. విజయనగర సామ్రాజ్యం స్థాపించిన సంవత్సరం?
   1. సా.శ 1333 2. సా.శ 1336
   3. సా.శ 1343 4. సా.శ 1347
57. బహమనీ రాజ్యం ఐదు రాజ్యాలుగా విడిపోయిన కాలం?
   1. సా.శ 1480–1520
   2. సా.శ 1489–1520
   3. సా.శ 1500–1530
   4. సా.శ 1490–1520
58. అబ్దుల్ రజాక్ విజయనగరానికి వచ్చినప్పుడు విజయనగర పాలకుడు?
   1. మొదటి దేవరాయలు
   2. రెండో దేవరాయలు
   3. శ్రీకృష్ణ దేవరాయలు
   4. ఆళియ రామరాయలు
59. శ్రీకృష్ణదేవరాయల పాలనా కాలం?
   1. సా.శ 1489–1520
   2. సా.శ . 1500–1526
   3. సా.శ 1509–1529
   4. సా.శ 1505–1530
60. కులీకుతబ్‌షా గోల్కొండ రాజ్యాన్ని స్థాపించిన సంవత్సరం?
   1. 1512 2. 1526
   3. 1532 4. 1543

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.3 | 2.2 | 3.2 | 4.3 |
| 5.1 | 6.2 | 7.1 | 8.4 |
| 9.4 | 10.1 | 11.2 | 12.3 |
| 13.2 | 14.1 | 15.4 | 16.4 |
| 17.2 | 18.3 | 19.4 | 20.3 |
| 21.2 | 22.2 | 23.2 | 24.3 |
| 25.4 | 26.1 | 27.2 | 28.2 |
| 29.4 | 30.3 | 31.2 | 32.3 |
| 33.1 | 34.4 | 35.2 | 36.4 |
| 37.1 | 38.2 | 39.2 | 40.2 |
| 41.1 | 42.1 | 43.3 | 44.3 |
| 45.3 | 46.2 | 47.4 | 48.4 |
| 49.4 | 50.2 | 51.1 | 52.4 |
| 53.3 | 54.3 | 55.2 | 56.2 |
| 57.2 | 58.2 | 59.3 | 60.1 |

రామాంజనేయులు, ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్